క్లుప్తంగా

'డయల్ 100' పై అవగాహన



బాన్సువాడ: బాన్సువాడ గ్రంథాలయంలో బుధవారం డయల్ 100 పై షీటీం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీటీం సభ్యులు అనిల్, ప్రియాంక మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 కు ఫోన్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, టీ-సేఫ్ యాప్ గురించి నిరుద్యోగులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ పాలకులు సుధాకర్ తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నిజాంసాగర్: మహమ్మద్‌నగర్ మండలంలోని గాలీపూర్‌లో పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్‌కుమార్ బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, నాయకులు గంజి హన్మాండ్లు, కిష్టారెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాంచందర్‌గౌడ్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మదన్‌మోహన్‌కు ఆహ్వానం



ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని వెల్లుట్లపేట శివారులో నిర్మించిన చెనింగ రాజరాజేశ్వరాలయం ప్రారంభోత్సవంలో పాల్గొని ఎమ్మెల్యే ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుకు గ్రామస్తులు బుధవారం ఆహ్వాన పత్రికను అందించారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని విన్నవించారు. గ్రామపెద్దలు, గ్రామస్తులు ఉన్నారు.

పొలాల్లో ప్రత్యేక పూజలు



బాన్సువాడ రూరల్: అక్షయ తృతీయను పురస్కరించుకుని బుధవారం పలు గ్రామాల్లో రైతులు, గ్రామస్తులు పొలాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మంగళహారతుల మధ్య నాగళ్లు, ట్రాక్టర్లను గ్రామంలో ఊరేగించారు. యోగేశ్వర కృషి చేపట్టే పొలంలో ప్రత్యేక పూజలు చేశారు. జైయోగేశ్వర్ నినాదాలు చేశారు. మండలంలోని బోర్లం, ఇబ్రాహింపేట్, తాడ్కోల్, సోమేశ్వర్ గ్రామాల్లో భక్తులు అక్షయ తృతీయను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. బోర్లంలో జరిగిన కార్యక్రమంలో కాపర్తి రమేశ్, కాపర్తి భరత్‌కుమార్, దారం బస్వరాజ్, గాండ్ల సాయిలు, బస్వారెడ్డి, మల్లారెడ్డి, సాయిరాం, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

మురికి కాలువలో పైపు లైన్



నస్రుల్లాబాద్: మండలంలోని బొప్పాస్‌పల్లిలో ఇంటింటికి అందించే నీటి పైపు లైన్ పూర్తిగా మురికి నీటి ప్రవాహంలో మునిగి పోయింది. అందులో పారుతున్న నీటిని చిన్నారులు తాగుతున్నారు. ఇలాంటి నీరు తాగడం వలనే ఆరోగ్య సమస్యలు ఏర్పడి అంతుచిక్కని వ్యాధులు వస్తుంటాయి. గ్రామంలో అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదాలు పొంచి ఉన్నాయ దానికి ఈ చిత్రాలే నిదర్శనం.

మేడేను జయప్రదం చేయండి



పిట్లం: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో బుధవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మే డే వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బుర్రెం బాల్‌రాజ్, బాలయ్య, పీరయ్య, శ్రీనివాస్, కుమార్, చిన్ను, కృష్ణ, పోచమ్మ, మైపాల్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

5 నుంచి శిక్షణ తరగతులు

కామారెడ్డి అర్బన్: స్నేహపురి కాలనీలోని ఎస్ఎస్‌వై యోగా కేంద్రంలో రిషి ప్రభాకర్ విద్యా కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 5 నుంచి 17వరకు సిద్ధ సమాధి యోగా శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్టు ప్రతినిధి చిట్టిమల్ల అనంతరాములు తెలిపారు. 14 ఏళ్ల పైబడి వారు హాజరు కావచ్చన్నారు. మరిన్ని వివరాలకు 78935 23239, 99896 35373, 944003166 నంబర్లను సంప్రదించాలని కోరారు.

'పది'లో మెరిసిన ప్రభుత్వ విద్యార్థులు



మిట్టపల్లి భవ్యశ్రీ (571)



నిక్షయ్ (581)



తేజశ్విని (576)



రాహుల్ (575)



భవిక (581)



పావని (579)



స్నిగ్ధారెడ్డి (573)



సహస్ర (576)



బసిరెడ్డి గాయత్రి (576)



ఎస్.త్రిష (572)

- హర్షం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు

సాక్షి నెట్‌వర్క్: ప్రభుత్వం విడుదల చేసిన పది ఫలితాల్లో జిల్లా ప్రభుత్వ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. గాంధారి మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పదో తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించినట్లు ఎంఈవో శ్రీహరి తెలిపారు. పాతంగల్ కలాన్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన మిట్టపల్లి భవ్యశ్రీ 571, జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన కస్తూరి సృజన 542 మార్కులు సాధించింది. నాగిరెడ్డిపేట మండలం గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలకు చెందిన కె గణేశ్ 558, మాల్తుమ్మెద హైస్కూల్‌కు చెందిన ఎం ప్రణీత్ 556, కేజీబీవీకి చెందిన జి నందిని 543 మార్కులు సాధించారు. లింగంపేట మండలంలోని మైనారిటీ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థి నిక్షయ్ 581, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని తేజశ్విని 576, మైనారిటీ విద్యార్థి రాహుల్ 575, జీవదాన్ హైస్కూల్ విద్యార్థిని అంజలి 573 మార్కులు సాధించారు. రామారెడ్డి మండలంలోని ఉప్పల్‌వాయి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థి జె తరుణ్‌తేజ్ 571, గిద్ద ఉన్నత పాఠశాల విద్యార్థి లాస్య రెడ్డి 570 మార్కులు సాధించారు.

ఎల్లారెడ్డి ప్రైవేటు పాఠశాలకు చెందిన విద్యార్థులు హిమగిరి 576, జీవదాన్ పాఠశాలకు చెందిన నబీలా నూరీన్ 572, మోడల్‌స్కూల్‌కు చెందిన విద్యార్థినులు పింకీబాయి, మానసలు 568, అంజలి 563 మార్కులు సాధించారు.

నస్రుల్లాబాద్ మండలం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని హర్షిణి 556 మార్కులతో మండల టాపర్‌గా నిలిచిందని ఎంఈవో చందర్ తెలిపారు. పెద్దకొడప్‌గల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని జె లావణ్య 541, కాటేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎ లావణ్య 516 మార్కులు సాధించినట్లు ఎంఈవో ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

మహమ్మద్‌నగర్ మండల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. మహమ్మద్‌నగర్ ఉన్నత పాఠశాలలో అల్లకుంట రోజ 533, సింగితం పాఠశాలలో కె నిహారిక 540, గాలీపూర్ పాఠశాలలో వైష్ణవి 489, కోమలంచ ఉన్నత పాఠశాలలో దుర్గాభవాని 526 మార్కులు సాధించి స్కూల్, మండల టాపర్లుగా నిలిచారు. తాడ్వాయి మండలం బ్రాహ్మణపల్లికి చెందిన వి కీర్తి 563, ఎర్రాపహాడ్‌కు చెందిన కె గంగోత్రి 562, బ్రాహ్మణపల్లికి చెందిన కె శ్రీజ 561 మార్కులు సాధించినట్లు ఎంఈవో రామస్వామి తెలిపారు. సదాశివనగర్ మండలం కల్వరాల్ ఉన్నత పాఠశాలకు చెందిన భవిక 581, సదాశివనగర్ మోడల్ స్కూల్‌కు చెందిన జోగిని పావని 579, స్నిగ్ధారెడ్డి, వడ్ల శ్రీకర్ 573 మార్కులు సాధించారు. దోమకొండ మండలంలోని ఆరు పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి. మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థిని సంగీత 560, బాలుర పాఠశాలకు చెందిన రాహుల్ 558, గురుకుల పాఠశాలకు చెందిన రాధిక 568, కేజీబీవీకి చెందిన అజిత 530, పలుగుగడ్డ పాఠశాలకు చెందిన శైలజ 516, అంబారిపేట పాఠశాలకు చెందిన వైష్ణవి 539 మార్కులు సాధించారు.

రాజంపేట కేజీబీవీకి చెందిన గుర్రాల వర్షశ్రీ 552, తాడూరి మానస 549, జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన దుబ్బని ప్రణీత్ 549, తలమడ్లకు చెందిన మొటాటి లిఖిత 549 మార్కులు సాధించారు. భిక్కనూరు మండలంలోని జంగంపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన సహస్ర 576, కేజీబీవీకి చెందిన అభి 560 మార్కులు సాధించారు.

బీబీపేట మండలం మాందాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల శ్రీనిధి 568, బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి ఉప్పు వసంత 566, ద్యావల కీర్తన 563, బీబీపేట బాలికల ఉన్నత పాఠశాల ఉమ్మేకుల్సుం 556 మార్కులు సాధించారు. కొత్తాబాది మాడల్‌స్కూల్‌కు చెందిన బసిరెడ్డి గాయత్రికి 576, బాన్సువాడ మండలం బోర్లం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన త్రిష 572, ఎ అక్షయ 571, కేతావత్ అశ్విని 570, బోడ అర్పిత 567, బాన్సువాడలోని జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలకు చెందిన లావణ్య 567, జెడ్పీహెచ్ఎస్ కోనాపూర్‌కు చెందిన ఎస్ బినూత్న 563, సీహెచ్ లాస్య 551, మైనారిటీ పాఠశాలకు చెందిన కైంకశ 563, కుసుమాంజలి 559, జెడ్పీహెచ్ఎస్ హన్మాజీపేట్‌కు చెందిన రచన 554, అపర్ణ 548, కొయ్యగుట్టలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ఆర్ రిషిక 554, సంకీర్తన 553, కొత్తాబాదిలోని కేజీబీవీలో భానుప్రియ 535, కవిత 514 మార్కులు సాధించారు.

అడ్డుకాని అంగవైకల్యం



నస్రుల్లాబాద్: మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఆర్ శృతికి రెండు చేతులు వంకర తిరిగి ఉంటాయి. ఆమె నస్రుల్లాబాద్ మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి చదువుకుంది. బుధవారం వెలువడిన ఫలితాల్లో ఆమె ఉత్తమ ప్రతిభ కనబరిచి 411 మార్కుల సాధించి ఆదర్శంగా నిలిచింది. ఉపాధ్యాయుల సహకారం, భవిత సెంటర్ ప్రోత్సాహంతో పరీక్షలు బాగా రాయగలిగానని విద్యార్థిని 'సాక్షి'తో తెలిపింది.

మండలాల వారీగా ఉత్తీర్ణత శాతం

జిల్లాలోని మండలాల వారీగా ఎస్సెస్సీ విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పరిశీలిస్తే దోమకొండ మండలం వందశాతం ఉత్తీర్ణతతో ప్రథమ స్థానంలో, 59.48 ఉత్తీర్ణత శాతంతో జుక్కల్ అట్టడుగున ఉంది. – కామారెడ్డి టౌన్

మండలం	విద్యార్థులు	ఉత్తీర్ణత	శాతం
దోమకొండ	457	457	100
సదాశివనగర్	630	629	99.84
భిక్కనూరు	641	639	99.69
బీబీపేట	358	356	99.44
మాచారెడ్డి	517	512	99.03
రాజంపేట	333	329	98.80
పిట్లం	554	547	98.74
నిజాంసాగర్	425	419	98.59
లింగంపేట	608	599	98.52
నస్రుల్లాబాద్	244	238	97.54
తాడ్వాయి	413	402	97.34
నాగిరెడ్డిపేట	417	404	96.88
రామారెడ్డి	439	421	95.90
కామారెడ్డి	2045	1952	95.45
ఎల్లారెడ్డి	718	674	93.87
బాన్సువాడ	1205	1125	93.96
బీర్కూర్	305	284	93.11
గాంధారి	375	350	93.09
మద్నూర్	683	603	88.29
బిచ్కుంద	614	541	87.11
పెద్దకొడప్‌గల్	212	183	86.32
జుక్కల్	348	207	59.48

		ఉత్తీర్ణత	శాతం
బాలురు	6,128	5,716	93.28
బాలికలు	6,414	6,155	95.96
మొత్తం	12,542	11,871	94.65

సాఫ్ట్‌వేర్‌లో రాణిస్తా



కష్టానికి తగిన ఫలితంగా 596 మార్కులు రావడం చాలా సంతోషంగా ఉంది. అమ్మానాన్నతోపాటు స్కూల్ ఉపాధ్యాయులు ఎంతగానో ప్రోత్సహించారు. మా నాన్న శశిధర్‌రెడ్డి కాంట్రాక్టర్, అమ్మ కీర్తన గృహిణి. మేము కామారెడ్డిలో నివాసం ఉంటున్నాం. సాఫ్ట్‌వేర్ రంగంలో రాణించాలనేదే నాలక్ష్యం. ఇంటర్‌లో ఎంపీసీ గ్రూప్ తీసుకుంటా.

– నిమ్మ అన్విత

ఐఐటీ సాధిస్తా



నాకు 590 మార్కులు రావడం చాలా సంతోషంగా ఉంది. నాన్న శ్రీధర్ బిజినేస్ చేస్తారు. అమ్మ రమాదేవి ప్రభుత్వ ఉపాధ్యాయురాలు. మేము కామారెడ్డిలో నివాసం ఉంటున్నాం. నేను రోజూ రాత్రి 11 గంటల వరకు చదివేదాన్ని. ఐఐటీతోపాటు సివిల్స్ నా లక్ష్యం.

– కొండ గాయత్రి

ఐటీ రంగంలో రాణిస్తా



రాష్ట్ర స్థాయి ర్యాంకు మార్కులు 590 రావడం చాలా సంతోషంగా ఉంది. నాన్న సంతోష్ బిజినెస్ చేస్తున్నారు. అమ్మ సౌమ్య గృహిణి. మేము కామారెడ్డిలో నివాసం ఉంటాం. ఐటీ రంగంలో రాణించాలన్నదే నా లక్ష్యం. ప్రతి రోజూ రాత్రి 10 గంటల వరకు సబ్జెక్ట్‌ల వారీగా ప్రణాళికలతో చదివాను.

– తోడుపునూరి శ్రేజిత

వెనకబడిన పాఠశాలలు ఇవే..

కామారెడ్డి రూరల్: కామారెడ్డి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణతలో వెనకబడ్డాయి. మండలంలో మొత్తం 18 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా కేవలం చిన్నమల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాలలో మాత్రమే వంద శాతం ఉత్తీర్ణత సాధించింది. కామారెడ్డి బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన కె స్పందన 565 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది.

మాచారెడ్డిలో రైతుల రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న రైతులు

మాచారెడ్డి: పంట కోతలు కోసి నెలరోజులు గడిచినా ఇప్పటి వరకు ప్రభుత్వం కాంటాలు చేయకపోవడంపై బుధవారం మాచారెడ్డిలో రైతులు రాస్తారోకో చేశారు. దీంతో గంట పాటు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. నెలరోజులుగా కొనుగోలు కేంద్రం వద్దే కొనుగోళ్ల కోసం పడిగాపులు కాస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు సమస్యను విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ శ్వేత, ఎస్సై అనిల్ ఘటన స్థలానికి చేరుకొని రైతులను సముదాయించారు. గురువారం నుంచి కాంటాలను ప్రారంభిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించి రాస్తారోకోను విరమించారు.

సైబర్ నేరాలపై అవగాహన



ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్న సభ్యులు

కామారెడ్డి టౌన్: సైబర్ నేరాలపై జిల్లా పోలీస్ కళాబృందం, షీ టీం ఆధ్వర్యంలో బుధవారం కామారెడ్డి బస్టాండ్‌లో తమ ప్రదర్శనతో ప్రయాణికులు అవగాహన కల్పించారు. వేసవి సెలవుల సందర్భంగా విద్యార్థులు సైబర్ నేరాలకు గురికావద్దని పోలీస్ కళాబృందం సభ్యుడు ప్రభాకర్ తెలిపారు. అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, బ్యాంక్, ఓటీపీ, ఇతర వివరాలను ఎవరికి చెప్పవద్దన్నారు. వేసవి సెలవుల్లో చెరువులు, కుంటలకు ఈతకు వెళ్లవద్దని, ఈత రానిదే ప్రాణాల మీదికీ తెచ్చుకోవద్దని చెప్పారు. చిన్నారులు, మహిళలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి షీ టీం సభ్యులు సౌజన్య వివరించారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నంబర్ 1930, లేదా 8712686094కు సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో తిరుపతి, సాయిలు తదితరులున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి



పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో నరేశ్

లింగంపేట: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఎంపీడీవో నరేశ్ లబ్ధిదారులకు సూచించారు. బుధవారం ఆయన లింగంపేట మండలం ఎల్లారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. మండలంలోని ఎల్లారం గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేసి 45 ఇళ్లు మంజూరైనట్లు తెలిపారు. అనంతరం నర్సరీ, వైకుంఠదామం, కంపోస్టు షెడ్డు, పల్లె ప్రకృతివనాన్ని పరిశీలించారు. ఎంపీవో మలహరి, కార్యదర్శి, లబ్ధిదారులు ఉన్నారు.

ఆపరేషన్ కాగార్‌ను నిలిపివేయాలి



భిక్కనూరు: కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కాగార్‌ను నిలిపివేసి మావోయిస్టులతో చర్చలు జరపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొత్త నర్సింలు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన భిక్కనూరులో విలేకరులతో మాట్లాడుతూ.. కర్రెగుట్టలో ఉన్న ఖనిజ సంపదను అదాని, అంబానీలకు దోచి పెట్టేందుకు కుట్రపన్ని ఆపరేషన్ కాగార్‌ను చేపట్టిందన్నారు. దీనిని దేశంలోని ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు.

ఉద్యోగిగా సేవలు అందించినప్పుడే గుర్తింపు



కామారెడ్డి టౌన్: ప్రభుత్వ ఉద్యోగిగా ప్రజలకు మెరుగైన సేవలు అందించినప్పుడే తగిన గుర్తింపు లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. కామారెడ్డి ఆర్డీవో కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించిన నర్సింలు బుధవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఆయనను శాలువాలతో సత్కరించి అభినందించారు. అనంతరం మాట్లాడుతూ మండలంలో పలు హోదాలలో ఆయన పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో భూమయ్య, దయాకర్ రెడ్డి, సుదర్శన్, నాయకులు ఉన్నారు.

ధాన్యం బస్తాలు తరలింపు

సాక్షి ఎఫెక్ట్..



కోమలంచ కొనుగోలు కేంద్రంలో లారీలను లోడ్ చేస్తున్న హమాలీలు

నిజాంసాగర్: మహమ్మద్‌నగర్ మండలం కోమలంచ గ్రామ ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద పేరుకుపోయిన ధాన్యం బస్తాలను బుధవారం లారీల్లో రైస్ మిల్లులకు తరలించారు. 'లారీలు రావు.. ధాన్యం బస్తాలు పోవు' అంటూ బుధవారం 'సాక్షి' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి జిల్లా అధికారులు స్పందించారు. సదరు కొనుగోలు కేంద్రానికి పిట్లం ట్రాన్స్‌పోర్టుతో పాటు బాన్సువాడ ట్రాన్స్‌పోర్టు ఏజెన్సీ ద్వారా లారీలు సరఫరా చేశారు. కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉన్న మూడు వేల పై చిలుకు ధాన్యం బస్తాలను లారీల్లో రైస్ మిల్లులకు తరలించడంతో కేంద్రం నిర్వాహకులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు.

పౌష్టికాహారం అందించాలి



నిజాంసాగర్: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులతో పాటు గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి అన్నారు. బుధవారం నిజాంసాగర్ మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లతో సెక్టార్ సమావేశం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల ప్రగతి నివేదికలను తెలుసుకున్నారు. సమావేశంలో సెక్టార్ అధ్యక్షురాలు రోజ, టీచర్లు నాగమణి, విజయలక్ష్మి, వినోద, ప్రమీల, సావిత్రి, సాయవ్వ, అనిత, విజయ తదితరులు ఉన్నారు.

ఉద్యోగ విరమణ తప్పనిసరి



కామారెడ్డి క్రైం: ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని ఎస్పీ రాజేశ్ చంద్ర అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ బుధవారం పదవీ విరమణ పొందిన ఎస్సై వెంకటేశ్వర్లును ఎస్పీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో 36 ఏళ్ల పాటు ఎస్సై వెంకటేశ్వర్లు అందించిన సేవలు ఎంతో విలువైనవని అన్నారు. కార్యక్రమంలో ఎస్బీ సీఐ తిరుపయ్య, రిజర్వుడ్ విభాగం సీఐలు సంతోష్ కుమార్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సమ్మర్‌క్యాంపు ప్రారంభం

నాగిరెడ్డిపేట: మండలంలోని గోపాల్‌పేట హైస్కూల్‌లో గురువారం వాలీబాల్ కోచింగ్‌కు సంబంధించి సమ్మర్‌క్యాంపు ప్రారంభించబడుతుందని పీడీ సబాత్‌కృష్ణ తెలిపారు. నేటి నుంచి ఈ నెల 31వరకు క్యాంపు కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం 6 నుంచి 8గంటల వరకు క్యాంపు ఉంటుందన్నారు. 14 ఏళ్ల లోపు గల బాలబాలికలు క్యాంపులో పాల్గొనవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

సంక్షిప్తం

రేపు ఆదిశంకరుల జయంతి వేడుకలు

కామారెడ్డి అర్బన్: జగద్గురు ఆదిశంకరచార్యుల జయంతి సందర్భంగా పట్టణంలోని ఆయా ఆలయాల్లో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వేదపండితులు ఆంజనేయశర్మ తెలిపారు. పట్టణంలోని శారద మాత ఆలయం, సంకష్టహర గణపతి ఆలయం, ఇష్టకార్య సిద్ధి హనుమాన్ ఆలయం, దేవీవిహార్‌లోని వీరహనుమాన్ ఆలయాల్లో విశేష పూజకార్యక్రమాలు ఉంటాయని భక్తులు విజయవంతం చేయాలని కోరారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

ఎల్లారెడ్డిరూరల్: పట్టణంలోని బగలాముఖి అమ్మవారి పీఠంలో బుధవారం రాజశ్యామల అమ్మవారి జన్మదిన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. జ్యోతిష్య పండితులు క్రాంతి పటేల్ ఆధ్వర్యంలో అమ్మవారి చిత్ర పటానికి ప్రత్యేక పూజలు చేశారు. అక్షయ తృతీయ రోజున అమ్మవారి జన్మదినం సందర్భంగా అభిషేకాలు, అన్నదానం చేశారు. కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పుస్తె, మట్టెల వితరణ



కామారెడ్డి టౌన్: పట్టణానికి చెందిన పేద కుటుంబానికి చెందిన కళ్యాణి వివాహానికి కావాల్సిన పుస్తె మట్టేలను కామారెడ్డి ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు గోవింద్ భాస్కర్, నరహరి, వెంకటరత్నం, నరేందర్‌కుమార్ బుధవారం వితరణ చేశారు. ఈ సందర్భంగా వారికి వధువు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

అనుమతి లేని పాఠశాలల్లో పిల్లలను చేర్పించొద్దు

బాన్సువాడ: అనుమతి లేని పాఠశాలల్లో పిల్లలను చేర్పించవద్దని ఎంఈవో నాగేశ్వర్‌రావు అన్నారు. బుధవారం మండల విద్యవనరుల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ బాన్సువాడ మండలంలో 22 పాఠశాలలకు ప్రభుత్వ గుర్తింపు ఉందని, గుర్తింపు లేని పాఠశాలల్లో పిల్లలను చేర్పించవద్దని సూచించారు. ప్రస్తుతం అనుమతి లేని పాఠశాలల యాజమాన్యం ప్రచారం చేస్తున్నాయని, ఆ పాఠశాలలపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. బాన్సువాడ మండలానికి 50 వేల పుస్తకాలు వస్తున్నాయని, పాఠశాలలు ప్రారంభం నాటికి అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పుస్తకాలు పంపిణీ చేస్తామని అన్నారు.

ఎంపీడీవోకు సన్మానం

బాన్సువాడ రూరల్: బాన్సువాడ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న ఎండీ బషీరుద్దీన్ బుధవారం పదవీ విరమణ పొందారు. పంచాయతీరాజ్ శాఖలో వివిధ హోదాల్లో పనిచేసిన బషీరుద్దీన్‌కు పంచాయతీ కార్యదర్శులు, మండల అధికార, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, స్టేట్ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు హాజరై సన్మానించారు. బషీరుద్దీన్ నియోజకవర్గంలో నీతి, నిజాయితీ, అంకితభావం కల్గిన అధికారిగా పేరు తెచ్చుకున్నారని కితాబిచ్చారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో సత్యనారాయణరెడ్డి, సూపరింటెండెంట్ ముజాహిద్, సీనియర్ అసిస్టెంట్ విఠల్, నాయకులు పాల్గొన్నారు.